ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ AD & TBI మాఫీల డివిజన్: సర్వీస్ హ్యాండ్‌బుక్

జూలై 2024న నవీకరించబడింది

NEBRASKA

Good Life. Great Mission.

# వ్యక్తిగత సంరక్షణ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**వ్యక్తిగత సంరక్షణ** 5761

**TBI వ్యక్తిగత సంరక్షణ** 6222

## సర్వీస్ నిర్వచనం

వ్యక్తిగత సంరక్షణ అనేది వైకల్యాలు (AD) మరియు ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ (TBI) కలిగిన వృద్ధులు, వయోజనులు మరియు పిల్లల కోసం HCBS మాఫీ పై అందించే ఒక సర్వీస్, ఇందులో పాల్గొనేవారి ఇల్లు మరియు ఇతర కమ్యూనిటీ నేపథ్యంలో రోజువారి జీవన కార్యకలాపాలు (ADLలు), ఆరోగ్య సంబంధిత పనులు లేదా రోజువారి జీవన ఇన్స్ట్రుమెంటల్ కార్యకలాపాలలో అవసరమైన మద్దతును అందిస్తుంది. అంగవైకల్యం లేకపోతే సాధారణంగా స్వీయ సామర్థ్యంతో చేసే పనులను పూర్తి చేయడంలో మాఫీలో పాల్గొనేవారికి వ్యక్తిగత సంరక్షణ సహాయాన్ని అందిస్తుంది.

## ప్రధాన నియమాలు

A. వ్యక్తిగత సంరక్షణ క్రింద ప్రతి కార్యకలాపం అవసరాన్ని పాల్గొనేవారి మూల్యాంకన సమయంలో గుర్తించాలి మరియు వ్యక్తి-కేంద్రీకృత ప్రణాళిక (PCP)లో చేర్చాలి.

B. పాల్గొనేవారి PCPలో ప్రత్యేకంగా పేర్కొంటే తప్ప ప్రొవైడర్‌లు ఒకే సమయంలో ఒకరి కంటే ఎక్కువ పాల్గొనేవారికి సర్వీసులను అందించలేరు.

C. పాల్గొనేవారు ఈ క్రింది అంశాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సర్వీసులకు అనుమతిని పొందుతారు:

1. తినడం: తినడం మరియు త్రాగడంలో మద్దతుతో సహా:
    a. ప్యాకేజీలను తెరవడం, ఆహారాన్ని కట్ చేయడం, పదార్థాలను జోడించడం, మరియు తినడం కోసం ఆహారాన్ని తయారు చేయడానికి వారు సొంతంగా చేయలేని ఇతర కార్యకలాపాలు ఉంటాయి.
    b. పాల్గొనేవారు సొంతంగా తినలేనప్పుడు, ప్రొవైడర్ పాల్గొనేవారికి తినిపిస్తారు.
    c. మద్దతులో ట్యూబ్ ఫీడింగ్ లేదా పూర్తి పేరెంటరల్ పోషణ వంటి ఇతర పద్ధతులలో పోషణను స్వీకరించడం ఉండవచ్చు.
2. స్నానం చేయడం: పూర్తిగా స్నానం చేపించడం లేదా షవర్ చేయడంలో సహాయం చేయడంతో సహా:
    a. టబ్ లేదా షవర్ లోకి తీసుకు వెళ్ళడం లేదా బయటకు తీసుకురావడం.
    b. శరీరంలో ప్రతి భాగాన్ని శుభ్రం చేయడం.
    c. ప్రొవైడర్, పాల్గొనేవారు స్నానం చేసే షెడ్యూలుకు సంబంధించి వారి ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకోవాలి.
3. డ్రెస్సింగ్: పై మరియు క్రింది శరీర భాగాల నుండి దుస్తులను తొలగించడం మరియు వేయడంతో సహా, వైద్యుడు-ఆదేశించిన ప్రోస్తెటిక్ లేదా ఆర్థోటిక్ పరికరాలతో మద్దతు అందించడం.
4. గ్రూమింగ్: దువ్వడం, పళ్ళు తోమడం, శుభ్రం చేయడం మరియు ఆరవేయడం వంటి రోజువారి వ్యక్తిగత పరిశుభ్రతతో సహా.
5. కదలిక: ఇంట్లో లేదా బయట నడవడం లేదా ఇతర లోకోమోషన్ ద్వారా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్ళడం.
6. టాయిలెటింగ్: టాయిలెట్, కమోడ్, బెడ్ ప్యాన్, లేదా యూరినల్‌ను ఉపయోగించడంతో సహా:
    a. టాయిలెట్‌కు తీసుకు వెళ్ళడం మరియు తీసుకు రావడం;
    b. టాయిలెట్ పై కూర్చోపెట్టడం మరియు లేపడం;
    c. దుస్తులను నిర్వహించడం;
    d. టాయిలెట్‌ను ఉపయోగించిన తరువాత శుభ్రం చేయడం; మరియు

e. ఓస్టోమీ లేదా క్యాథరర్ నిర్వహణ.

7. బదిలీ చేయడం: మంచంపై నుండి కుర్చీకి మరియు తిరిగి మంచం పైకి, వాహనంలోకి వెళ్ళడం మరియు బయటకు తీసుకురావడం, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మరడంతో సహా.
8. విసర్జన నిర్వహణ: లోదుస్తులు లేదా ప్యాడ్‌లను మార్చడం, శుభ్రం చేయడం, మరియు పాడైన వాటిని పారవేయడం.
9. ఆరోగ్య-సంబంధిత సర్వీసులు: ఈ క్రింది వాటితో సహా:

a. పాల్గొనేవారి ఆరోగ్యంలో మార్పులను గమనించడం మరియు కుటుంబం, వైద్యులు మరియు సర్వీస్ కోఆర్డినేటర్‌కు తెలియజేయడం;
b. ఆరోగ్య అవగాహన మరియు కౌన్సిలింగ్;
c. నైపుణ్య లేదా నర్సింగ్ సంరక్షణ:
d. స్టేట్ చట్టం అనుమతించిన మేరకు ఔషధాలను అందించడం, లేదా ఔషధాల నిర్వహణ.

10. దృష్టి/వినికిడి/కమ్యూనికేషన్: కమ్యూనికేషన్ పరంగా పాల్గొనేవారు ఎంచుకున్న ఫోన్, కంప్యూటర్ లేదా పరికరాన్ని ఉపయోగించడంలో పాల్గొనేవారికి సహాయం చేయడంతో సహా దృష్టి, వినికిడి, లేదా కమ్యూనికేషన్ అవసరాల మూల్యాంకనం కారణంగా అవసరం అయ్యే ఇతర మద్ధతులను అందించడం.

C. అందించే మద్ధతు ప్రత్యక్ష మద్ధతు రూపంగా ఉండవచ్చు, ఇందులో ప్రొవైడర్ ఆ వ్యక్తి కోసం పనులను చేస్తారు లేదా ఆ పనిని చేయడానికి ప్రొవైడర్, పాల్గొనేవారికి సూచనలను ఇస్తారు.
D. సర్వీసులను ఎపిసోడిక్ లేదా నిరంతర ప్రాతిపదికన అందించవచ్చు.
E. వ్యక్తిగత సంరక్షణ, పాల్గొనేవారి స్వతంత్రత మరియు గోప్యతను సాధ్యమైనంతగా నిర్వహించగలిగే విధంగా అందించబడుతుంది.
F. పాల్గొనేవారి ఇంటికి వారు మాత్రమే బాధ్యులుగా ఉన్నప్పుడు ఇంటిని నిర్వహించడానికి మరియు ఆపరేట్ చేయడానికి అవసరమైన వాటికి మాత్రమే సాధారణ ఇంటి పనులు పరిమితం అవుతాయి.
G. స్వతంత్ర ప్రొవైడర్‌ల నిర్వహణ మరియు పర్యవేక్షణ పాల్గొనేవారి నిరంతర బాధ్యత.
H. కనీసం నెలకు ఒకసారి, సర్వీస్ కోఆర్డినేటర్ మరియు పాల్గొనేవారు ఇద్దరు పాల్గొనేవారి PCPని పర్యవేక్షించాలి, ఇందులో మాఫీ సర్వీసుల వినియోగాన్ని లేదా వినియోగించకపోవడాన్ని తనిఖీ చేయాలి.
I. వ్యక్తిగత సంరక్షణ అనేది 18 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వయోజనుల కోసం అందించే సర్వీస్.

1. పాల్గొనే వ్యక్తి 16 లేదా 17 సంవత్సరాల పిల్లవాడు అయ్యి వయోజన సర్వీసులకు మారుతుంటే, వారు వ్యక్తిగత సంరక్షణను అందుకోవచ్చు.
2. పిల్లల సర్వీస్, EPSDTతో సహా మెడిక్‌ఎయిడ్ స్టేట్ ప్రణాళికలో కవర్ చేయని అదనపు సర్వీసులకు పరిమితం అవుతాయి, అయితే సంస్థలలో చేరడానికి నివారించే మాఫీ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటాయి.
3. 21 కంటే తక్కువ వయస్సు ఉన్న పాల్గొనేవారికి మెడిక్‌ఎయిడ్ స్టేట్ ప్లాన్ కవర్ చేసే సర్వీసులను వ్యక్తిగత సంరక్షణగా కాకుండా EPSDT క్రింద అవసరమయ్యే సర్వీసులుగా అందించాలి.

J. వ్యక్తిగత సంరక్షణలో హాబిలిటేషన్ చేర్చబడదు మరియు స్వీయ-సహాయం, సామాజీకరణ, లేదా అనుకూల నైపుణ్యాలను పొందడంలో, నిలుపు కోవడంలో, లేదా మెరుగుపరచడంలో సహాయం చేయదు.
K. వ్యక్తిగత సంరక్షణలో కంపానియన్‌లో అందించే అవే మద్ధతులు ఉంటాయి ఎప్పుడైతే ADLలు లేదా ఆరోగ్య సంబంధిత పనులలో మద్ధతుతో పాటుగా ఈ మద్ధతులు కూడా అందిస్తున్నపుడు.

1. ADLలు లేదా ఆరోగ్య సంబంధిత పనులలో మద్ధతు అవసరం లేనప్పుడు, వ్యక్తిగత సంరక్షణ అనుమతించబడదు.
2. ఈ సర్వీస్ కంపానియన్ లేదా పని సర్వీసుల నిబంధనలను పునరావృతం చేయరాదు.

L. మెడిక్‌ఎయిడ్ స్టేట్ ప్లాన్ క్రింద అందించే వ్యక్తిగత సంరక్షణ యొక్క పరిధి మరియు స్వభావం అనేది AD మరియు TBI మాఫీల క్రింద అందించే వ్యక్తిగత సంరక్షణతో భిన్నంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో పర్యవేక్షణ అందించబడుతుంది. పాల్గొనేవారు ఒకే సమయంలో రెండు సర్వీసులను అందుకునేందుకు అనుమతించబడరు.
M. కంపానియన్, అడల్ట్ డే, తాత్కాలిక సంరక్షణ, వైకల్యాలు ఉన్న పిల్లలకు అదనపు సంరక్షణ లేదా వైద్యేతర రవాణా సర్వీసులతో ఓవర్ ల్యాప్ అయ్యే సమయాలలో పాల్గొనేవారు ఈ సర్వీసును అందుకునేందుకు అనుమతించబడరు.

N. పాల్గొనేవారి PCP రాత్రివేళలలో మద్దతు అవసరమైన ప్రత్యేక సంరక్షణ అవసరాలను వివరిస్తే మాత్రమే రాత్రివేళ నిద్రించే సమయంలో వ్యక్తిగత సంరక్షణ అందించబడుతుంది.

1. అందించే సర్వీస్‌లలో చేయవలసిన పనులను సర్వీస్ కోఆర్డినేటర్ చేరుస్తారు.
2. ఈ పనులులో ఈ క్రింది వాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా ఉంటాయి:

   a. ఒత్తిడి వలన కలిగే గాయాలను నివారించడానికి స్థితిని మార్చడం మరియు తిప్పడం;
   b. పాల్గొనేవారి మలమూత్రాల నియంత్రణ సమస్యలను పర్యవేక్షించడం; మరియు
   c. ట్రాకియోస్టమీ సక్షనింగ్.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ డివిజన్ మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. వ్యక్తిగత సంరక్షణ ప్రొవైడర్‌లు తప్పకుండా:

1. పని చేసే ఎలక్ట్రానిక్ విజిట్ వెరిఫికేషన్ (EVV) సిస్టమ్ కలిగి ఉండాలి, ఇది సర్వీస్ అపాయింట్మెంట్‌ల చెక్‌ఇన్ మరియు చెక్‌ఔట్‌లను ఎలక్ట్రానిక్‌గా అనుమతిస్తుంది;
2. EVV సిస్టమ్ కోసం తగిన కంప్యూటర్ నైపుణ్యాలు మరియు సాంకేతికతకు యాక్సెస్‌ను కలిగి ఉండాలి; మరియు
3. TBI మాఫీ ప్రొవైడర్‌లు వ్యక్తిగత సంరక్షణ సర్వీసులను అందించే ముందు DHHS-ఆమోదిత TBI శిక్షణను పూర్తి చేయాలి.

## రేట్లు

A. రేట్లు స్వతంత్ర ప్రొవైడర్ ప్రాతిపదికన, ప్రొవైడర్ మరియు రిసోర్స్ డెవలపర్ (RD) మధ్య చర్చల ప్రక్రియ ద్వారా నిర్ణయించబడతాయి.
B. ప్రొవైడర్ వార్షిక ఒప్పందం ముగిసే సమయంలో రేట్లు వార్షికంగా సమీక్షించబడతాయి.
C. పాల్గొనేవారి సంరక్షణ అవసరాలు పెరిగినప్పుడు ప్రొవైడర్‌లు తిరిగి చర్చలను అభ్యర్థించవచ్చు.
D. పాల్గొనేవారి సర్వీస్ అవసరాలు, ప్రొవైడర్ నైపుణ్య స్థాయి, మరియు భౌగోళిక ప్రదేశాలను బట్టి రేటు గురించి చర్చించవచ్చు.
E. రేట్లు, ప్రొవైడర్ ప్రైవేట్ వ్యక్తుల నుండి వసూలు చేసే రేటు కంటే తక్కువగా సాధారణ మరియు కస్టమరీ రేట్ల ఆధారంగా నిర్ణయించబడతాయి.
F. సర్వీసులు గంటలు, రోజులు, లేదా సంఘటనల తరచుదనం ప్రతిపదికన అనుమతించబడతాయి.
G. పాల్గొనే వ్యక్తి పూర్తిగా ఒక గంట హాజరు కాకపోతే, ప్రొవైడర్‌లు పావు గంటకు బిల్ చేయాలి.